

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 22 | జూలై | 2025 | పేజీలు : 19


## గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తాం

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

వ్యాపార రంగంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం

ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు

చెల్పూర్ లో 5.50 కోట్ల కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో

బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం జులై 21 మేజర్ న్యూస్: గడిచిన 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిరాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు అన్నారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్ లో 5.50 కోట్లు కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో మంత్రి పొంగులేటి కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబులు మాట్లాడుతూ మనం చేపట్టే మంచి కార్యక్రమాలకు మిగతా 2లో..

## కొత్తపల్లిగోరిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

శాంతి భద్రతలపై పూర్తి దృష్టి : మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు



5 లో



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రమాదం కలగకుండా చూడాలి
- యూరియా స్టాక్ మీద ప్రజలకు వాస్తవాలు తెలిసేలా ఫెర్టిలైజర్ షాప్ ల ఎదుట డిస్ ప్లే చేయాలి
- ఈ నెల 25 నుండి వచ్చే నెల 10వ తేది వరకు అన్ని మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలి
- వర్షపు నీటిని వృధాగా పోనివ్వొద్దు వొడిసి పట్టి సద్వినియోగం చేసుకోవాలి
- సీజన్ వ్యాధులు, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వైరల్ ఫివర్ రాకుండా చర్యలు తీసుకోవాలి
- డాక్టర్లు విధిగా 24 గంటలు అందుబాటులో ఉండాలి
- ఎరువుల మీద కంప్లైంట్ లు ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాలి
- కలెక్టర్ లు ఆకస్మిక తనిఖీలు చేయాలి
- అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లా లి : సీఎం రేవంత్ రెడ్డి









సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , జూలై 21 , మేజర్ న్యూస్ : అధికారులు అప్రత్తమంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ , దామోదర రాజనర్సింహ , వివేక్ వెంకటస్వామి , అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఉమ్మడి జిల్లాల నుండి వరంగల్, హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, దివాకర టిఎస్, అద్వైత్ కుమార్ సింగ్ లతో పాటు ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు , అధికారులు హాజరైన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రమాదం కలగకుండా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవా లన్నారు. వర్షపు నీటిని వృధాగా పోనివ్వొద్దు వడిసి పట్టి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పిడుగు పాటుకు మానవ, జంతు నష్టం జరగకూడదని, ఒక వేళ జరిగితే వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా , మలేరియా , వైరల్ ఫీవర్స్ రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ వైద్యులు విధిగా 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని, క్షేత్ర స్థాయిలో తనిఖీలు జరిగితే క్రింద స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు. 25 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు అన్ని మండలాల్లో మిగతా 2లో..

# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి..

ఎపుడు దేవుని ఆశీస్సులు ఉంటాయని, అన్ని వేళలా సహకరిస్తారని తెలిపారు.ఈ ప్రాంతం సస్య శ్యామలం గా ఉండాలని ప్రభుత్వం ఎల్లపుడు ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దివంగత నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలని సంకల్పించారని, ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్ టి సి బస్సులు, పెట్రోల్ బంక్ లు , సోలార్ పవర్ కేంద్రాలు, దాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నా 10 నెలల్లో 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 500లకు గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్యసేవలకు 10 లక్షలు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామని తెలిపారు. 5 లక్షల కొత్త రేషన్ కార్డు లతో పాటు 16 లక్షల కొత్త పేర్లను పాత కార్డులలో నమోదు చేశామని తెలిపారు ఎంఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షలు ఇస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇళ్లు మంజూరు చేశామని,రాబోయే రోజుల్లో అదనంగా 1500 ఇళ్లు ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు.ప్రతి సోమవారంఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు 3 సార్లు ఓడిపోయినా ప్రజల మన్ననలు పొంది నాలుగో సారి అత్యధిక మెజారిటీతో గెలిచారని, ఓడిపోతే ప్రజలను ఒదిలేసే వాడు నాయకుడు కాదనీ, ఓడినా గెలిచినా ప్రజల వెన్నంటి ఉండే వాడు అసలైన నాయకుడని అభినందించారు. నియోజక వర్గంలో గత ప్రభుత్వం హయంలో వరదలు సంభవించి నష్టం జరిగితే అది పూడ్చడానికి కాలుకు బలపం కట్టుకుని మరి అన్ని శాఖల మంత్రుల దగ్గరికి తిరిగి నియోజక వర్గం అభివృద్ధికి నిద్ర హారాలు మాని కృషి చేస్తున్నారన్నారు. కర్ణాల కుంట 180 ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇళ్ళ విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇస్తామని పేర్కొన్నారు. సత్తన్న ను ఎలా గెలిపించి ప్రభుత్వాన్ని నిలబెట్టారో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఈ ప్రభుత్వానికి మీ అస్సీస్సులు, గెలిపించాల్సిన బాధ్యత. మీపై ఉందని తెలిపారు. గత ప్రభుత్వ యాయంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కొరకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 15 వేల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేశామని, 5వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసామని తెలిపారు. నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. చెల్పూర్ లో 5 కోట్ల 50 లక్షలు తో లక్షల కే టి పి సి ఎస్ ఆర్ నిధులతో బస్టాండ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గణపురంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశామని మహిళలకు మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటం కొసం 20 ఎకరాల కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుకు సబ్సిడీ ఇస్తుందని సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్టీసీ ఎడ్ సలోమం, ఆర్ ఎం విజయ భాను, డిఎం ఇందు, సింగిల్ విండో చైర్మన్లు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి పాల్గొన్నారు.









## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ చేపట్టాలని, ఇంచార్జ్ మంత్రులు విధిగా పాల్గొనాలని తెలిపారు. యూరియా బ్లాక్ చేసినా, నల్ల బజారుకు తరలించినా కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు నష్టం కలిగే పని ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. యూరియా స్టాక్ మీద ప్రజలకు వాస్తవాలు తెలిసేలా ఫెర్టిలైజర్ షాప్ ల బయట బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ని నియమించాలని, వ్యవసాయా నికి కాకుండా ఇతర అవసరాల కోసం దారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎరువుల మీద కంప్లైంట్ లు ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాలని, కొత్త రేషన్ కార్డు, అలాగే మార్పులు , చేర్పులు పూర్తి స్థాయిలో జరగాలన్నారు. ఈనెల 25 నుండి వచ్చే 10 వ తేది వరకు అన్ని మండల కేంద్రాలలో రేషన్ కార్డులను పంపిణీ చేయాలని, ప్రతి మండలం కు ఒక అధికారి ని నియమించి రేషన్ కార్డులు ఎన్ని ఇస్తున్నారు తదితర విషయాలు ప్రజలకు తెలియ చేయాలని తెలిపారు. అస్థి, ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



# వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు



### ముదిరిపోతున్న వరి నారుమడులు

తాడ్వాయి జూలై 21మేజర్ న్యూస్ సూర్య : వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరి నారుమడులు ఎండి పోతున్నాయి.ఖరీఫ్ సీజన్లో రైతులు మొక్కజొన్న,వరి,పత్తి తదితర పంటలు మొక్కదశలోనే మాడిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతిరోజు మేఘాలు మేఘావృత్తమై కమ్ముకుంటున్నాయి. పూర్తి స్థాయి లో వర్షాలు కురవక చెరువుల్లోకి నీరు రాకపోవడంతో వరి నారుమ డులు ఎండిపోయే దశకు చేరుకున్నాయి.బావుల కింద కుంటల కింద నారుమ డులను కాపాడుకుంటున్నారు. వర్షాధార భూములలో పోసిన నారుమడులు ఎండిపోయే దశకు చేరుకున్నాయి.

చిరుజల్లులు చినుకుల కోసం వర్షాలు లేక పంటలు ఎండిపోతాయేమోనని దిగులుతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బావుల కింద నారుమ డులు ముదిరిపోయే దశకు చేరుకున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ఆకులపెల్లి ఎల్లయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిలీప్ రాజ్



హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని సింగారం గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఆకులపెల్లి నగేష్ తండ్రి ఆకులపెల్లి ఎల్లయ్య దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిలీప్ రాజ్ లు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రేషన్ డీలర్ చిలుకూరి శ్రీనివాస్ రెడ్డి అత్తమ్మ దోపతి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రిన్సిపాల్, సిబ్బంది లను వెంటనే సస్పెండ్ చేయాలి

**ఎస్ ఎస్ ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్, టీఎంజెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్**



పరకాల, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ఇటీవల కాలంలో గురుకులాల్లో సంక్షేమ హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు అధికం అవుతున్నాయని, వాటి నిర్మూలనకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ ఎస్ ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండాల సుమన్, టిఎంజెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెను చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని సూచిస్తే ఇంకా అక్కడ అక్కడ ప్రిన్సిపాల్స్ ,సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫుడ్ పాయిజన్ ఘటనలకు ఆస్కారం ఏర్పడే విధంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలన్నారు. ఉన్నతాధికారులు నిత్యం గురుకులాలను సందర్శించాలని సైంటిఫిక్ స్టడీ ఫోరం ఎస్ ఎస్ ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ టీఎంజెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ లు డిమాండ్ చేసారు.

# క్రమశిక్షణ కలిగిన నేత మల్లికార్జున ఖర్గే

**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**

**ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు**

పరకాల, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: క్రమశిక్షణ కలిగిన నేత మల్లికార్జున ఖర్గే అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం పరకాల పట్టణం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ





కలిగిన నాయకుడు మల్లికార్జున్ ఖర్గే అని ఆయన పార్టీ కి సేవ చేస్తూ ప్రజాసేవకు అంకితమై ఇందిరా గాంధీ కుటుంబంలో కుటుంబ సభ్యుడిగా పేరున్న మహానేత అన్నారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ, పసుల రమేష్ ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు శ్రవణ్ కుమార్, గూడెల్లి సదన్ కుమార్, చెరుపల్లి మొగిలి, సూది మల్ల కిషోర్, గుట్ట రమేష్, గడ్డం శివ ,సదానందం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# టేకుమట్లలో ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

టేకుమట్ల జూలై 21 మేజర్ న్యూస్ సూర్య : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలను టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ 1969లో కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లికార్జున ఖర్గే 1972లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది, 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009 నుంచి 2019 వరకు ఎంపీగా గెలుపొంది లేబర్, ఎంప్లాయిమెంట్, రైల్వే శాఖ మంత్రిగా తనదైన శైలిలో సేవలను కొనసాగించారు. 2021 నుండి రాజ్యసభ ప్రతిపక్ష నేతగా కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ, అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తో అత్యంత నమ్మకస్తుడిగా కొనసాగి 2022లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతూ తన రాజకీయ అనుభవంతో సామాజిక న్యాయం కోసం, ప్రతినిత్యం పోరాడుతున్న మల్లికార్జున ఖర్గే నిండు నూరేళ్ల కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ దేశ ప్రజలకు తన సేవలు అందించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్ గౌడ్, బొల్లెపల్లి శ్రీకాంత్ గౌడ్, పోల్సాని దేవేందర్ రావు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు నింపి నీటిని విడుదల చేయాలి

**వర్ధన్నపేట నియోజకవర్గంలోని దేవాదుల ప్రాజెక్ట్ కెనాల్ ఉన్న అన్ని గ్రామాల చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**

వర్ధన్నపేట జూలై 21 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం మొదలై రెండు నెలలుగడుస్తున్నప్పటికీ సరైన వర్షాలు లేక వరి నాట్లు వేయక చెరువులు కుంటల్లో నీరు లేక గ్రౌండ్ వాటర్ లేక బోర్లు , బావులు సరి అయిన నీటిలోభ్యత లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రైతులను పట్టించుకునే ఆలోచన చేయకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులు సకాలంలో వరి నాట్లు వేసుకునే విధంగా దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కోసం వినతి పత్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యేలు రైతుల పరిస్థితి కనబడడం లేదా అని ప్రశ్నించారు. క్రికెట్ స్టేడియాలు నిర్మిస్తే దాని ద్వారా కమిషన్లు వస్తాయి కానీ రైతులకు కెనాల్ ద్వారా నీటిని అందించడం ద్వారా ఎటువంటి కమిషన్లు రావని అందుకనే రైతులను పట్టించుకోకుండా తమ జేబులు నింపుకునే ప్రాజెక్టుల కోసం ఎమ్మెల్యేలు తహ తహ లాడుతున్నారు తప్ప కెనాల్ ద్వారా నీటిని అందించడం ద్వారా రైతులు మరియు వ్యవసాయం మీద ఆధారపడ్డ ఎంతోమంది కూలీలు వ్యవసాయ అనుసంధాన రంగాల వారికి



ఉపయోగంగా ఉండే వాటి గురించి ఆలోచించకపోవడం చాలా విడ్డూరం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కళ్ళు తెరిచి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని అందించకపోతే రైతుల కోసం టెంట్లు వేసి నిరాహార దీక్షలు చేయాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోవు వారంలోపు దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్న చెరువులన్నింటిని నింపకపోతే రైతుల సహాయంతో రాస్తారోకోలు మరియు నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు అదేవిధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా సమాధానం తమ ఓటు ద్వారా చెప్పాలని ప్రజల కు మరియు రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవిని

**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది**

**నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని**




హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిదని,కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ, 104, 108, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని పేర్కొన్నారు. నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పేదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు.శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరపున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సబబు కాదని కార్యక్రమాన్ని సాగించామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**తొర్రూర్ మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**





తొర్రూర్ జులై 21 మేజర్ న్యూస్ (సూర్య) : పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయన్నారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని ఆమె పేర్కొన్నారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందన్నారు. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పేద ప్రజలు సంక్షేమం దృష్టిలో పెట్టుకొని సన్నబియ్యాన్ని రేషన్ షాపుల్లో ఇవ్వడం మూలంగా ధనవంతుడు ఏ విధంగా సన్నబియ్యం తింటున్నాడో పేదవాడు కూడా అదే విధంగా సన్నబియ్యం తినాలని ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టాడన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల రెవెన్యూ తహశీల్దార్, శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ నరసయ్య స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిగోరిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

### శాంతి భద్రతలపై పూర్తి దృష్టి : మంత్రులు పొంగులేటి, శ్రీధర్బాబు



కొత్తపల్లిగోరి(రేగొండ), జులై 21 ,మేజర్ న్యూస్ (సూర్య) : సమాజంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేందుకు పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. సోమవారం కొత్తపల్లిగోరి మండలంలో నిర్మితమైన నూతన పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలసి వారు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రులు మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కొత్తపల్లిగోరి లో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగిందని, ఇది స్థానిక ప్రజల రక్షణకు చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. సోమవారం నుంచే కొత్తపల్లిగోరి పోలీస్ స్టేషన్ పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా పోలీసులను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. నూతన పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా నియమితులైన దివ్య, సాక్షాత్తు మంత్రుల సమక్షంలో కుర్చీలో కూర్చొని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఎస్పీ సంపత్ రావు, పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై 21, మేజర్ న్యూస్(సూర్య): భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.భారీ వర్షాల దృష్ట్యా జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, సహాయం కోసం ప్రజలు ఫోన్ నెంబర్ 7995074803 కాల్ చేయవచ్చన్నారు.నాలుగు షిఫ్టుల వారీగా 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

# యువతకు ఉపాధి కల్పన పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాల నిర్వహణ

నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుద్దిల్ల శ్రీధర్ బాబు

టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృత్తి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రులు





భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 21 మేజర్ న్యూస్:యువతకు ఉపాధి కల్పన పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్ కో వంటి ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించారు.





సూర్య
www.suryaa.com





## ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్

### పుట్టిన రోజు సందర్భం గా శాలువాతో సన్మానించిన మేయర్



హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పుట్టిన రోజు ను పురస్కరించుకోని సోమవారం నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.22

## పేరూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏఎస్పి శివం ఉపాధ్యాయ



వాజేడు జూలై 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ను ఏటూరునాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ సందర్శించారు. ఆ స్టేషన్ పరిధిలోని గ్రామాల వివరాలు ముంపు ప్రాంతాలను అడిగి తెలుసుకుని వర్షాకాలం లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉందని అందుకుగాను మురళిస్తూ మందస్తు జాగ్రత్త చర్యగా ఆ ప్రాంతాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అక్కడ ఉన్న స్టేషన్ ఆఫీసర్ కు సూచనలు సలహాలను అందజేశారు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యువత డ్రగ్స్ కు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని రక్షకు సంబంధించిన సమాచారం గనక వచ్చినట్టయితే ఎంత కష్టమైనా తక్షణమే చర్యలు తీసుకుని ఎవరైనా డ్రగ్స్ బాధ్యతలు ఉంటే వారికి సలహాలు సూచనలు ఇస్తూ ఆ డ్రగ్స్ భారం నుంచి భయపడే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ స్టేషన్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

### జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటం

### ఆగస్టు 19-22 తేదీల్లో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: దేశంలోని పాలకవర్గాలు అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, జిల్లా సమగ్రాభి వృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, ఆగస్టు 19-22 తేదీల్లో మేడ్చల్ జిల్లాలో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని పేర్కొన్నారు. స్థానికంగా కనీస మౌలిక సదుపాయాలు సైతం కల్పించక పోవడం బాధాకరమని అన్నారు. పేదలు ప్రభుత్వ భూములలో నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, వారికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలన్నారు. గత అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పేద ప్రజలకు మాత్రం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పట్టాలు అందని ద్రాక్షగానే మిగిలాయని పేర్కొన్నారు. పాలకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని



తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేపట్టాలని, రాంపూర్- మడికొండ డంపింగ్ యార్డును ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేదే కమ్యూనిస్టులేనని అన్నారు. ఆగస్టు 19 నుండి 22 వరకు 4 రోజుల పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామరంలో జరగనున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, జిల్లా నాయకులు మాలోతు శంకర్ నాయక్, బట్టు మల్లయ్య, మండల నాయకులు చిలుక బాబు, కొట్టే లింగయ్య, వెంకటయ్య, బండి రత్తమ్మ, సింగరపు కొమురయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ కొంక అశోక్




దామెర:సూర్య(మేజర్ న్యూస్) భారీ వర్షాల నేపథ్యంలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దామెర ఎస్ ఐ కొంక అశోక్ కోరారు. సోమవారం పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ,మంగళ బుధవారాలు భారీ వర్షాలు పడనున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు శిథిలమైన ఇళ్లలో ఉండకుండా జాగ్రత్త గా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లకూడదని సూచించారు.వర్షాలు పడే సమయంలో పిడుగులు పడే అవకాశంఉన్నందున చెట్లకింద నిలబడవద్దని, కరెంటు స్తంభాలను చేతులతో పట్టుకోవద్దని, గ్రామాల్లో ఎటువంటి విపత్కర పరిస్థితి ఏర్పడినా వెంటనే డయల్ 100 లేదా గ్రామపంచాయతీకి సమాచారం అందించాలని ఎస్ఐ కొంక అశోక్ ఒక ప్రకటనలో కోరారు.

## భర్త ఇంటి ముదు భార్య ఆందోళన

### అదనపు కట్నం కోసం వేధింపులు

### అత్త హత్యయత్నానికి పాల్పడిందని ఆరోపణ



జఫర్ గడ్, జూలై 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని షాపల్లి గ్రామంలో సోమవారం ఓ భార్య తన భర్త కాపురానికి తీసుకువెళ్తులేడని భర్త ఇంటి ముందు తన తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు చేపట్టింది. వివరాల్లోకెళ్తే జఫర్గడ్ మండలంలోని షాపెల్లి గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటేష్, లక్ష్మీ దంపతులకు కుమారుడు శివరాత్రి శ్రీకాంత్ కు, రఘునాథ్ పల్లి మండలం కుర్సపల్లి గ్రామానికి చెందిన గుర్రం స్వామి, నీలమ్మ దంపతుల కుమార్తె గుర్రం శ్రావణి కి 2023 జూన్ 9న వివాహం జరిపించారు. వివాహం సందర్భంగా పెళ్లి కుమారునికి 30 లక్షల రూపాయలు కట్ట కానుకలు సమర్పించినట్లు కుమార్తె తల్లిదండ్రులు తెలిపారు. వివాహం జరిగి నెల రోజులు షాపల్లి గ్రామంలో ఉండగా అనంతరం బతుకుదెరువు కొరకు హైదరాబాద్కు తరలి వెళ్లారు. అక్కడ నెల రోజులు కాపురం అనంతరం తన భర్త తరచూ గొడవపడి అధిక కట్నం తేవాలని వేధించ సాగారు.ఈ క్రమంలో తన భర్త, అత్తమములు తీవ్ర వేధింపులకు పాల్పడ్డారని గ్యాస్ లీక్ చేసి తనపై హత్యాయత్నానికి కూడా పాల్పడ్డారని ఈ విషయమై ఉప్పల్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని శ్రావణి తెలిపారు. గత మే నెలలో మా అమ్మగారి ఇంట్లో ఉంటున్న తనపై తన అత్తగారి సంబంధించిన ఆరూరు వ్యక్తులు దాడులకు పాల్పడి తన పుస్తెలతాడు ఎత్తుకెళ్లిపోయారని తెలిపింది. పలుమార్లు పెద్దమనుషులకు ఫిర్యాదు చేసిన ఆ వినకపోగా అదనపు కట్నం హైదరాబాదులో భూమి కొనిస్తేనే కాపురానికి తీసుకు వళ్తానని తనను రెండు సంవత్సరాలుగా మానసికంగా తీవ్రంగా హింసిస్తున్నారని తనకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే ఉండి ఆందోళన చేస్తానని తెలిపారు. పోలీసులు మహిళా కమిషన్ జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని భారీ తరాలు కోరారు.

# ఏజెన్సీ గ్రామాలకు ప్రభుత్వం పెద్దపీట

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి



తాడ్వాయి జూలై 21మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ములుగు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు.సోమవారం మండలంలోని కాటాపురం గ్రామంలో పలు రకాల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు.ఇందులో భాగంగాపద్మ శాలి సంఘంకు 10 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్, ఎల్లమ్మ దేవాల యం ప్రహరీ గోడ, గ్రామంలోని పలు సిసి రోడ్లు ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్రతి మండలంలో ఆరు కోట్లకు పైగా నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, ములుగు మున్సిపాలిటీ, ఏటూరునాగారం డివిజన్, మల్లంపల్లి మండలం, జిల్లా కేంద్రంలో అధునాతన బస్టాండ్, ఏటూరునాగారంలో బస్ డిపో, ములుగులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ,ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం, వరదల వలన నష్టపోయిన వంతెనల నిర్మాణం లాంటి పనులతో ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మంత్రి సితక్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ,ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. కొందరు అభివృద్ధిని ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించడం మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి మధు, మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరం చిరంజీవి,ఎండి. ముజఫర్,మాజీ సర్పంచులు బెజ్జూరి



శ్రీనివాస్,మంకిడి నరసింహస్వామి,నర్సయ్య, మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు ముక్తి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని లక్ష్మయ్య, మద్దూరి రాములు, మద్దూరి రాజు,కమ్మ శ్రీను,గౌడ సంఘం సభ్యులు పులి నరసయ్య, బెల్లంకొండ రోశయ్య,గడ్డం శ్రీధర్, గుండు సదయ్య,తడక రమేష్, పులి రవి, పాలకుర్తి మధు, రంగు రాజు,పద్మశాలి సంఘం సభ్యులు గడల సారయ్య,పల్నాటి సత్య, కూచన సురేష్,కందకట్ల సాంబయ్య,వంగరి సదానందం, నేతాని రామ్మోహన్,బాసాని ముకుందం, ఆటో రామారావు, ఉప్పల శివ,శరత్, భరత్, అబ్బు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు



గీసుగొండ జులై 21 మేజర్ న్యూస్ (సూర్య) మండలం లోని ఎలుకుర్తి హవేలీలో యూరియా కొరత రైతులను నిరాశకు గురిచేస్తోంది.సహకార పరప తి సంఘం ఎదుట సోమవారం యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.కాగా పోలీసుల బం దోబస్తు మధ్య రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకు నిలబడితే కొందరికే యూరియా దక్కిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరత లేకుండా చూడాలని, రైతులను ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు.

## నేడు మంత్రి సీతక్క పర్యటన విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి జూలై 21మేజర్ న్యూస్ సూర్య : నేడు మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని మండలంలోని రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న లబ్ధిదారులందరూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల, గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు,మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## పేదోడికి సొంత ఇల్లు కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

### పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ



వర్ధన్నపేట జూలై 21 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదోడికి సొంత ఇంటి కల నెరవేర్చడం జరుగుతుందనీ కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు అన్నారు. సోమవారం మండలం లోని ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు టెంకాయ లు కొట్టి ముగ్గులు పోయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి పేదవాడికి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ది అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న కేఆర్ నాగరాజు అహర్నిశలు పాటుపడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ వర్ధన్నపేటలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ కోర్ట్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే నాగరాజుకి నియోజకవర్గ తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో అయినవోలు టెంపుల్ డైరెక్టర్ గుంటి కుమారస్వామి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య దుప్పల్లి ఏలియా టి రాములు టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చిమల్లు గ్రామపంచాయతీ సిబ్బంది రాజు చోటే తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీ లు ధరించి జర్నలిస్టుల నిరసన

రేగొండ, జూలై 21, మేజర్ న్యూస్ (సూర్య) : ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు ఆదివారం భూపాలపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో జర్నలిస్టుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేగొండ మండల జర్నలిస్టులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి ప్రెస్ క్లబ్ ఎదుట నినాదాలు చేశారు. గోరి కొత్తపల్లి లో జరిగిన మంత్రుల పర్యటనకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. జర్నలిస్టులకు కనీస గౌరవ మర్యాదలు లేకుండా మాట్లాడడం పట్ల ఎమ్మెల్యే పై మండల జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పట్టెం కోటిలింగం, సామల తిరుపతిరెడ్డి, గాజర్ల తిరుపతి గౌడ్, బండి సోమయ్య గౌడ్, బండి కమలాకర్ గౌడ్, సుంకరి శ్రీధర్ పటేల్, బత్తుల ఆనంద్ నేత, బండి సమ్మయ్య గౌడ్, నామాల రమేష్, రొంటాల శంకర్, మంతెన సురేష్, బండారి రాజు, గూనిగంటి రాకేష్, పాల్గొన్నారు.

## మహిళ నాయకురాలు సునీతను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య



వర్ధన్నపేట జిల్లా 21 మేజర్ న్యూస్ సూర్య:వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామానికి చెందిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు తీగల సునిత అనారోగ్య రీత్యా హనుమకొండలోని యశస్వి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటుండగా సోమవారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య దంపతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల సునీతని పరామర్శించి సునీత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సునీత ఆరోగ్య పరిస్థితి విషయమై సంబంధిత డాక్టర్లతో మాట్లాడి సునీత ఎప్పుడు కోల్కుంటారనే వివరాలు అడిగి తెలుసుకుని సునీత తొందరగా కోలుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు . తీగల సునీత ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ కట్ర్యాల గ్రామశాఖ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ కార్యదర్శి కొండేటి మధుకర్ , యూత్ నాయకులు దొమ్మాట రాము లు ఉన్నారు.




## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు




హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు ,దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



చిట్యాల, జులై 21 మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి సోమవారం మిత్రులు ఆర్థిక సహాయం చేశారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల్ల కుమారస్వామి కారోబార్ పని చేస్తూ ఏప్రిల్ 9న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుమారస్వామితో మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకున్న అతని చిన్ననాటి మిత్రులు రూ. 25 వేల రూపాయలను జిల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కుమార స్వామి మిత్రులైన బండారి సదయ్య,కంటి రమేష్, వెల్దండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 23న రిజర్వాయర్ల ద్వారా

# సాగు నీటి విడుదల




**కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి**

**రిజర్వాయర్ల నుండి ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగు నీరు అందిస్తాం**

**మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, జులై 21,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 23 న నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్ల ద్వారా సాగు నీటిని విడుదల చేస్తున్నామని కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నారు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగు నీరు అందిందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేవాదుల ద్వారా రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపి సాగు నీరు అందించాలంటే మోటార్లు సరిగా నడవక సాంకేతిక సమస్యలు తలెత్తు తున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ధర్మసాగర్, ఘనపూర్, మల్లన్న గండి, అశ్వరావుపల్లి రిజర్వాయర్లలో నీటి నిలువలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. రైతులు నాట్లు వేసేందుకు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి రైతులకు సాగు నీరు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటి నిలువలతో రైతులు నాట్లు వేసేందుకు సాగు నీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్, మల్లన్న గండి మల్లన్న గండి కుడి, ఎడమ కాలువలు, ఘనపూర్ నవాబ్ పేట మెయిన్ కెనాల్, అశ్వారావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కాలువల ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో నీటి నిలువల కారణంగా నిరంతరాయంగా నీటి విడుదల సాధ్యం కాదని తెలిపారు. రైతులు నాట్లు వేసేందుకు ప్రస్తుతం 10రోజుల పాటు నీటి విడుదల జరుగుతుందని అన్నారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలకు రైతులు సహకరించాలని కోరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, బీజేపీ పార్టీకి బిసిలపైన ప్రేమ ఉంటే వెంటనే బిసి బిల్లుకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. అది చేతకాక బిసిలపై కపట ప్రేమ చూపిస్తూ ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్ బిసిలకు అందించాలని శాసన సభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ల పైన రాష్ట్ర ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు ,మండలాధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కోళ్ల రవి, గడ్డమీది సురేష్ కుమార్,పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, మాజీ సర్పంచ్ పోగుల సారంగ పాణి,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,గుర్రం రాజు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, తెల్లాకుల రామకృష్ణ, సింగపురం వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

### గోదావరి పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, పాకాల సరస్సు పరిరక్షణపై

## పార్ల మెంట్లో ప్రశ్నించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు, పచ్చదనం పెంపు కోసం కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు పాకాల సరస్సు, అభయారణ్యం పరిరక్షణ , ఎకోటూరిజం అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ గోదావరి నది తీరాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల నష్టాన్ని సమగ్రంగా బేరీజు వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యల గురించి మంత్రి వివరించారు. అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా పర్యావరణ అసమతుల్యత సంభవించి గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న నష్టాల గురించి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేస్తూ లోక్ సభ దృష్టికి సమస్యను తీసుకు వచ్చారు. జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ మొక్కల పెంపకం ప్రాజెక్టు గురించి, పాకాల వన్యప్రాణి సంరక్షణకు కేంద్ర ప్రభు త్వం చేపడుతున్న చర్యల గురించి ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. ఇటీవలే కాలంలో ఎకోటూరిజం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ విడుదల చేస్తున్న నిధుల గురించి కూడా ఎంపీ తన ప్రశ్న లో ప్రస్తావించారు. కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పాలసీ విధానాలు సంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఇసుకు అక్రమ రవాణా ను అరికట్టేందుకు తమ వైపు నుండి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. అక్రమ కార్యకాలపాల నిరోధానికి 2016, 2020 లో పర్యావరణ శాఖ నిర్దేశించిన గైడ్ లెన్స్ ప్రకారం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి వివరించారు. వరంగల్ లో గ్రీన్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో కార్యాచరణ సమగ్రంగా కొనసాగుతుందని మొక్కల పెంపకం పచ్చదనం విస్తరణ విషయం లో తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రణాళిక వివరాలు అందాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు.



## గ్రంధాలయ చైర్మన్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

కాటారం, జూన్ 21, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కోట రాజబాబు గౌడ్ కు కాటారం యూత్ కాంగ్రెస్ నాయకుడు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాటారం సబ్ డివిజన్ లో గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సన్మానించిన వారిలో మొగిలి రాజ్ కుమార్ యాదవ్, ఆత్మకూరి స్వామి యాదవ్, బండం రాజశేఖర్ రెడ్డి, కాల్రేవుల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేషన్ కార్డుల పంపిణీ

### డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు



తాడ్వాయి జూలై 21మేజర్ న్యూస్ సూర్య : నేడు మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ తాహ సిల్దార్ సురేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం నాకు ముఖ్యఅ తిథిగా మంత్రి సీతక్క సీతక్క హాజరవుతున్నారని అ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండల కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం లో రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్న లబ్ధిదారులు అంద రూ హాజరు కావాలని మండ లంలో 1299 రేషన్ కార్డులు మంజూరైనయని ఆమె చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు లబ్ధిదారులందరూ సకాలంలో హాజరు కావాలన్నారు.

## సీతక్కని ట్రోల్స్ చేయడం సరికాదు

### మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల



మంగపేట, జులై 21, సూర్య (మేజర్ న్యూస్): ఇందిరా మహిళా శక్తి సంబరా లలో సీతక్క ఎత్తుకు న్న బతుకమ్మ జారి పోవడంతో దానిని ఆసరాగా తీసుకొని సీతక్కని ట్రోల్ చేయడం సరికాదని మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు శానం నిర్మల అన్నారు. సోమవా రం కాంగ్రెస్ పార్టీ మండల మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో శానం నిర్మల పాల్గొని మాట్లాడుతూ సీతక్క అన్యాయాలను ప్రశ్నించిన ప్రజా గొంతుక అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలిసినవ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గరి నుండే కాదు తన చిన్నప్పటి నుండి బతుకమ్మ ఆడిందని తెలిపారు. జారిపోయిన బతుకమ్మను లక్ష్యంగా చేసుకుని సీతక్క ని సామాజిక మాధ్యమాల్లో పదే పదే చూపిస్తూ విమర్శించడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. కార్యక్రమంలో మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట డైరెక్టర్ అనిత మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



### దాతల సహకారంతో అభివృద్ధి పనులపై ప్రణాళికలు

### భక్తుల కోసం 48 వసతి గృహాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### జాతర నిధుల నుండి అభివృద్ధి కోసం రూ.30 లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్

### ఆలయ ఈవో - అద్దంకి నాగేశ్వర్ రావు



గీసుగొండ జులై 21 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోనే ప్రసిద్ధమైన కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించినట్లు ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.సోమవారం కొమ్మాల దేవస్థానంలో ఏర్పాటు చేసే అభివృద్ధి పనుల వివరాలు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జాతరలో ఏర్పాటు చేసే అభివృద్ధి పనులపై నివేదిక తయారుచేసినట్లు తెలిపారు.దాతల సహకారంతో జాతరకు వచ్చిన భక్తుల కోసం 48 వసతి గృహాల నిర్మాణం ఏర్పాటు చేస్తున్నామని,ఒక్కో గృహానికి రూ.8లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు.ఆలయం నుండి ఆర్చి గేటు వరకు మైక్ సిస్టమ్,దేవాలయం నందు శ్రావణమాసోత్సవం సందర్భంగా నూతనంగా పలు కార్యక్రమాలు నిర్వహించనునటకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.జాతర ఆదాయం నుండి అభివృద్ధి పనులకోసం రూ.30 లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసినట్లు పేర్కొన్నారు.జాతర నిధుల నుండి ఆలయం వద్ద ప్రదక్షణ మండపం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు,ఆలయ అర్చకులు కాండూరి రామాచార్యులు,విష్ణు, ఫణీంద్ర, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



కాటారం, జులై 21, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శ్రీధర్ కూతురు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. శ్రీధర్ ఆర్థిక స్తోమత లేక చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ ఉండడంతో వారికి అండగా ఉందామని సోషల్ మీడియా వేదికగా వారి క్రికెట్ మిత్రులైన కుంభం మహేష్ రెడ్డి, కృష్ణ, పసుల తేజ పటేల్, సంకల్పించుకొని చేయి చేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలని, సోషల్ మీడియా ద్వారా మిత్రులందరికీ సమాచారం అందించి ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం పంపించారు. దీని ద్వారా వచ్చిన మొత్తం డబ్బులు రూ.70000 సోమవారం రోజున మిత్రులు హాస్పటల్ కు వెళ్లి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు ఎన్నిక

### ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్న సన్నిహితులు ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల యాజమాన్యాలు



మల్హర్, జూలై 21 మేజర్ న్యూస్ సూర్య :తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన శ్రీ సాయివాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కాటారం మండలంలోని వివేకానంద హై స్కూల్ లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో ట్రస్మా భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షునిగా వీరమనేని సంపత్ రావు, ఉపాధ్యక్షు లుగా బోడేటి మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు, సహాయ కార్య దర్శిగా కుడుదుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ ఎన్నికయ్యారు.1989 లో మారుమూల గ్రామమైన తాడిచర్ల లో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రైవేటు పాఠశాలను స్థాపించిన సంపత్ రావు రికగ్నైజ్డ్ పాఠశాలల సంఘమైన ట్రస్మా సంఘం కాటారం ఏరియా కమిటీ సెక్రటరీ గా ఒకసారి, మూడు పర్యాయాలు కాటారం ఏరియా కమిటీ అధ్యక్షులు గా జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా అంచెలంచెలుగా సంపత్ రావు ఎదిగారు. మల్హర్ రావు మండలం నుండి జిల్లా ట్రస్మా అధ్య క్షులుగా ఎన్నిక కావడం పట్ల మండలంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యా యులు, సన్నిహితులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా,ఉపాధ్యాయ సమస్యలపై యూ.ఎస్.పి.సి దశలవారి పోరాటం

**ఈ నెల 23,24 న తహసిల్దార్ ద్వారా సీఎం కు వినతపత్రం**

**ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు**

**ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి మహా ధర్నా**

**ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి**




వరంగల్ జులై 21 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్ పి సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నన్నెబోయిన తిరుపతి పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక సుబేదారి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన యూఎస్పిసి హనుమకొండ,వరంగల్ జిల్లాల స్టీరింగ్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఈ నెల 23,24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని ,ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని,అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు,నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను,ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ,నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి,ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని,ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్,పిఈటిల అప్గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని,వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని,కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి,యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు రావుల రమేష్ ,పెండం రాజు, సుజన్ ప్రసాదరావు, కట్కూరి శ్రీనివాస్ ఊటుకూరి అశోక్, ఆకుల గోవిందరావు, గోడిశాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లున్న కబోదుల్లా బీఆర్ఎస్ ప్రకటనలు

**దయాకర్ రావు కుటిల రాజకీయాలు వర్ధన్నపేట లో చెల్లవు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**

వర్ధన్నపేట జూలై 21 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం సమయంలో వర్షాలు కాస్త ఆలస్యంగా కురుస్తున్నప్పటికి రైతులు ఏ మాత్రం ధైర్యం కోల్పోకుండా ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో పంటల సాగులో జాప్యం లేకుండా ముందుకు వెళుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు ఏం చేయాలో పాలుపోక కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. సోమవారం వర్ధన్న పేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పాలనలో కేవలం కాళేశ్వరం పేర లక్ష కోట్ల అవినీతికి పాల్పడి రైతులను , రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలో పడేసి ప్రపంచ చరిత్రలో ఏనాడు లేని విధంగా అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నేతలు రైతులపై ప్రేమ ఒలకబోయడం కేవలం ఎన్నికల్లో తమపై సానుభూతి కోసమేనని ప్రజలు గుర్తింస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అక్రమాలను సహించలేకనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం తేచ్చుకున్న తర్వాత చరిత్రలో ఏనాడు లేని విధంగా పంటలను పండిచిన చరిత్ర మండల , నియోజకవర్గ ప్రజలకు ఉందనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంకోవాలని సూచించారు. అంత గొప్ప ఇంత గొప్ప అని చేప్పిన కాళేశ్వరం కూలేశ్వరం అయినప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు అవసరమైన నీటిని కాంగ్రెస్ ప్రభుత్వం అందించి చూపించిందని సత్య నారాయణ అన్నారు. అధే విధంగా గడిచిన 20 నెలల కాలంలో దేవాదుల నుండి మండలంలో ఒక్క చెరువు, కుంట నింపలేదని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రకటనలు శుద్ధ అబద్ధమని దీనిపై క్షేత్రస్థాయిలో తాము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని దమ్మంటే బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు ఉన్న అవగాహన పట్ల వ్యాఖ్యలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. 3 దశాబ్దాలకు పైగా నిత్యం ప్రజలతో కలిసి ఉన్న ఆయనకు ప్రజలకు ఎప్పుడు ఏం కావాలో అవగాహన ఉందని ప్రజలు విశ్వసించే తమ నాయకుడిగా



ఎన్నుకున్నారని ఈ విషయాన్ని మరిచిపోయి ప్రజల తీర్పును తప్పుబడుతున్న బీఆర్ఎస్ నేతలకు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎద్దు సత్యనారాయణ అన్నారు. పక్క నియోజకవర్గం పాలకుర్తిలో ఘోర ఓటమి మూటగట్టుకుని అక్కడ తన ఉనికి కోల్పోయి ఏం చేయాలో దిక్కు తోచక ఎస్సీ నియోజకవర్గంలో కుటిల రాజకీయాలు చేయాలని చూస్తు దళిత ఎమ్మెల్యే పై గల్లీ నేతలతో వ్యాఖ్యలు చేయిస్తున్న దయాకర్ రావు కుటిల రాజకీయాలు ఇక్కడ సాగవని ఎద్దు సత్యనారాయణ హెచ్చిరించారు. దయాకర్ రావుకు ఏ మాత్రం దళితులపై గౌరవం ఉన్నా ముందు నియోజకవర్గానికి దళితుడిని నియోజకవర్గ ఇంచార్జీగా భాద్యతలు ఇవ్వాలని ఆన్నారు. దయాకర్ రావు కుటిల రాజకీయాలను బీఆర్ఎస్లో దళిత నేతలు గమనించాలని ఆన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో తమ ఉనికి నిరూపించు కోవాలంటే వాస్తవాల దిశగా ప్రకటనలు చేస్తే మంచిదని లేదంటే వారికి రాజకీయంగా శాశ్వత సమాధి కట్టడానికి ప్రజలు ఏ మాత్రం వెనకడుగు వేయరన్న ఈ విషయాన్ని మరింత ప్రజల్లో కి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం పాల్గోన్నారు.

# వికలాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలి

**ఎమ్మార్పీఎస్ మండల**

**అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ**



మల్హర్, జూలై 21 మేజర్ న్యూస్ సూర్య : ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ డిమాండ్ సోమవారం మండల కేంద్ర మైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నెల 25 న భూపాలపల్లి జిల్లా కు వస్తున్న సందర్భంగా వికలాంగులు, వృద్ధులు, వితంతు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లవేన రాజేంద్రప్రసాద్, మీసాల లక్ష్మయ్య, ఇందారపు సుమన్, రేపాల లింగయ్య, కేసారపు రమేష్, రేపాల శరత్, సత్తయ్య, శంకరయ్య, శశిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు బోగస్




## ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి (జూలై 22) సూర్య న్యూస్: పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు అధ్యక్షతన సీనియర్ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీల క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు మాట్లాడినారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు.ప్రజల్లో మార్పు వచ్చింది మోసపోయాం అని వారు తెలుసుకున్నారు.కష్టపడే ప్రతీ కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుంది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిక హెచ్చరిక వారం రోజుల్లో రైతులకి సాగునీరు ఇవ్వకపోతే పాదయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ ఇంటి ముట్టడి చేస్తాం.కొందరు నేను నీళ్ల కోసం పాదయాత్ర చేస్తే చిల్లర మాటలు మాట్లాడుతున్నారు అది వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నా.గతంలో ఈ నీళ్ల కోసమే కదా నేను మహారాష్ట్రా లో బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో లాటి దెబ్బలు తిన్నది, వర్ధన్నపేట కి నీళ్ళకోసం కష్టపడినానని అని తెలిపారు.తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిల్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు.రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది. సరైన పాలన లేదన్నారు. కేసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా ఉన్నారని గుర్తు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే.పార్టీ



క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి. నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 80% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ సోషల్ మీడియా నాయకుల సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలసి గట్టిగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తిప్పి కొట్టే విధంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయి



## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, జులై 21(మేజర్ న్యూస్ సూర్య):క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లెబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బంధనపల్లి,గన్నారం, రాయపర్తి,దుబ్బ తండా గ్రామాల ను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి యువతకు 9 క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మీ యొక్క భావి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మీ పైనే ఉందని మీపై మీ కుటుంబ సభ్యులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన యువతకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గాది రవీందర్ రెడ్డి లేతాకుల మధుకర్ రెడ్డి,ఐత రాంచందర్, పరుపాటి రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, లేతాకుల మహేందర్ రెడ్డి, ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఐత రాజు, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత రవి, ఉబ్బని మధు,బల్లెం యాదగిరి, ఐత జంపి, రాకేష్, ప్రవీణ్,భూక్య దీప్లా నాయక్, కుక్కల భాస్కర్,దేదావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయం



రాయపర్తి, జులై 21(మేజర్ న్యూస్ సూర్య):పేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బంధన పల్లి గ్రామానికి చెందిన చిమ్మ ఎల్లమ్మ, ఎలుకపల్లి లచ్చమ్మ,చిర్ర నరేష్, మంద గోలమ్మ,ఎలుకపల్లి కొమురమ్మ, దుబ్బ తండా గ్రామానికి చెందిన డాంగి జమ్మ్మా,దేదావత్ వసంత, డాాగి రాజేశ్వరి,దేదావత్ పర్యా కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని వారి యొక్క కష్టసుఖాలలో పాలు పంచుకుంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, ఐత రామ్ చందర్, పరుపాటి రవీందర్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,చందు రాము,పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్,ఐత రాజు, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి,జంపి, రాకేష్, ప్రవీణ్,మాజీ సర్పంచ్ భూక్య దీప్ల నాయక్, దేదావత్ కమలవెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలుకపల్లి రమేష్, జగన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా శశిధర్ రావు



కాటారం, జూలై 21, మేజర్ సూర్య న్యూస్: ప్రైవేట్ పాఠశాలల భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షునిగా మల్హర్ మండలం చెందిన బ్రిలి యంట్ ట్ పాఠశాల అధినేత శశిధర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలికలు కొట్టే శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్ రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్ల సమస్యల పరిష్కారానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జిల్లాలో పూర్తిస్థాయి కమిటీ నియమిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎమ్మెల్యే గండ్ర వ్యాఖ్యలపై జర్నలిస్టుల నిరసన

**జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకో**

**దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**క్షమాపణ చెప్పాలని జర్నలిస్టుల డిమాండ్**

**మంత్రుల పర్యటన కార్యక్రమాన్ని బహిష్కరించిన జర్నలిస్టులు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 21 మేజర్ న్యూస్: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టుల పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు కదం తొక్కారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. విలేకరులనుద్దేశించి దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. దీంతో కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జర్నలిస్టులందరు ఏకమై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని సమిష్టిగా ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన మంత్రుల పర్యటన కార్యక్రమాలను మూకుమ్మడిగా బహిష్కరించారు. ఎమ్మెల్యే అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ విలేకరులను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ధర్నా సందర్భంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్, ఎస్సై సాంబమూర్తిలు ధర్నా వద్దకు చేరుకొని విలేకరు లకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.





# శ్వేతార్కలో కొనసాగుతున్న రోహిణి నక్షత్ర పూజలు



వరంగల్ లీగల్ జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ కాజీపేట స్వయంభు శ్వేతార్క మూలగణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆషాడ మాస ఏకాదశి రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ భామ రుక్మిణి సమేత శ్రీ కృష్ణ స్వామి వారికి విశేషంగా పంచామృత పంచవర్ణ, ఏకధార, సహస్ర ధార, మన్యసూక్త అభిషేకం సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ఇంచార్జ్ క్రమటాల కవితభాస్కరరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా, ఇంచార్జ్ గంట సీనమ్మ నేత్వర్యంలో స్వామి వారికి అభిషేక కార్యక్రమాన్ని అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి, హరికృష్ణ స్వామి, రోహిథ్ ఉపాధ్యాయ, శివం దువేది ,మనోజ్ త్రిపాఠి అభిషేక కార్యక్రమాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అభిషేక జల సంప్రోక్షణ చేశారు. ఈ క్రమంలో అలంకరణ ధూపదీప నైవేద్యం నిర్వహించి భక్తులందరికీ మహా ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.



## ఘనంగా వైఎస్ ఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట, జులై 21, సూర్య (మేజర్ న్యూస్): బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు యడ్లపల్లి నరసింహ రావు(వైఎస్ ఆర్) జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపు కున్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్, జిల్లా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, గ్రామ అధ్యక్షులు చదలవాడ సాంబశివ రావు, మరియు సీనియర్ నాయకులు కర్రి శ్యాంబాబు, రాయసా హెబ్, మల్లికంటి శంకర్, యూత్ నాయకులు కర్రీ శ్రీను, నిమ్మగడ్డ ప్రవీణ్, కౌసర్, హుస్సేన్, రాంమోహన్, తంబీ, నాగేంద్ర కుమార్, నరేష్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన బొబ్బల అశోక్ రెడ్డి



పాలకుర్తి జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికిపాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొద టి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తండ్రికి వచ్చిన చిన్న ఆలోచన ఆయ నను ప్రపంచ జ్ఞానిగా తీర్చిదిద్దిందని తెలిపారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని అమలుచే యడంతో తీవ్రలోపం ఉందని, దీనివల్ల దేశంలో ప్రమాదకర అవకతవకలు జరుగుతున్నాయన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పులి ఐలోని ,బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ యాకయ్య మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, గుగ్గిళ్ళ రామస్వామి,జంగా రాములు, పులి సూరయ్య, రామచంద్ర, మల్లేష్, మదత రాజు, దొంతర పోయిన ఉప్పలయ్య పనికేర చేరలు, గుగ్గిళ్ళ అశోక్, పెదరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తోటి రేషన్ డీలర్ కి మండల రేషన్ డీలర్ల సంఘం తరపున బాధిత కుటుంబానికి చేయూత



పాలకుర్తి జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బానోతు యాదయ్య సోమవారం ఉదయం మరణించగా,పాలకుర్తి మండల రేషన్ డీలర్స్ సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి,సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్స్ సంఘం అధ్యక్షుడు బానోతు చత్రు నాయక్, రేషన్ డీలర్లు ఏలూరి యాకన్న,బోనగిరి నారాయణ,వీరమల్ల జైహింద్,రావుల భీమన్న,కోడిశాల బాబు,నాసం మధుసూదన్, వీరమనేని రమేష్ రావు,గుగ్గిల రామస్వామి,పేరం శ్రీనివాస్,చౌడరపు సోమేశ్వర్, పూర్మ రఘుపాల్ రెడ్డి,గుగులోతు రఘురామ్,ముత్తినేని రాజు,మూల రాఘవులు,మగ్గం కుమారస్వామి, గ్యార యాకయ్య,తాళ్లపెల్లి మదార్, భూక్య యాకుబ్,గుగులోతు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది





## పాలకుర్తి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య)గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా, వారి మొరల్ని పెదవిపైకి తీసుకురాలేకపోయారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లబ్దిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్, తహసిల్దార్ నాగేశ్వర చారి,పాలకుర్తి ఎంపీడీవో రవీందర్, ఆర్.ఐ రాకేష్,బ్లాక్ అధ్యక్షుడురాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి,సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు,మాజీ దేవస్థాన చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి,అడ్డూరి రవీందర్ రావు, బైరు భార్గవ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ ఎండీ మదర్,బండిపల్లి మణెమ్మ,గాదెపాక భాస్కర్, పెనుగొండ రమేష్,మాదాసు హరీష్,మొలుగురి యాకయ్య, బొమ్మగాని భాస్కర్,సుధాకర్ రెడ్డి,రమేష్ నాయక్, మండల రేషన్ డీలర్లు,మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీ సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన కత్తి వెంకటస్వామి



పాలకుర్తి జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువుశ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్,టి పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు, కడుదూరి ప్రభాకర్, పులి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొని ఆయన ను శాలువతో సన్మానించారు.

# గ్రామాలలో పొదుపు సంఘాలు పేదలకు ఎంతో వరం



## మృతురాలు కుటుంబానికి ఆర్థిక భారాన్ని తగ్గించే క్రమమే ఈ సహాయం

**- చేయూత పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్ .**

ఆత్మకూరు జూలై 21, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్ గ్రామంలో అనారోగ్యంతో అకాల మరణం చెందిన పాండవుల జ్యోతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించుచు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాలలో పొదుపు సంఘాలు పేదలకు వరం అని చేయూత పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదల ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరినీ సంఘంలో సభ్యులుగా చేర్పించి వారి కుటుంబ ఆర్థిక అవసరాలకు ఎంతో తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే హౌజుబుజుర్గు గ్రామంలో చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం ఏర్పాటు చేసి వారి నుండి ప్రతినెల పొదుపుల రూపంలో డబ్బులు సేకరించి తిరిగి ఆ సభ్యులకు ఆర్థిక అవసరాలు తీర్చుట కొరకు అప్పుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు అకాల మరణం చెందినట్లయితే ఆర్థిక భారం ఆ కుటుంబం పై పడకుండా వారికి ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే సంఘ సభ్యురాలు పాండవుల జ్యోతి అనారోగ్యంతో అకాల మరణం చెందడం మూలంగా నామిని మృతురాలు భర్త పాండవుల రవి కి రూ.20,000 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సయ్యద్ మౌలా, సంఘ పాలకవర్గ సభ్యులు శ్రీమతి శోభా, మంగళపల్లి రజిత ,బొడిగ రాంబాబు ,షేక్ హుస్సేన్ ,సయ్యద్ కరీం, సయ్యద్ యాకుబ్ ,సయ్యద్ మౌలా ,నీలం కుమార్ మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ వలి తదితరులు పాల్గొన్నారు

## జూలై 22 న తెలంగాణ రైతు సంఘం మండల మహాసభను జయప్రదం చేయండి



పాలకుర్తి జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రైతు సంఘం పాలకుర్తి మండల మహాసభలు మండలలోని గూడూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా నాయకులు బెల్లి సంపత్, శ్రీలత లు తెలుపారు. అనంతరం ఈ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో మోడీ అధికారంలో 2014లో వచ్చిన నాడు స్వామినాథ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం తెస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చి 11 సంవత్సరాల అవుతున్నప్పటికీ ఇచ్చిన ఏ ఒక్క హామీను అమలు చేయకపోగా అనేక రైతు వ్యతిరేక విధానాలు చట్టాలను తీసుకొస్తున్నారని నేడు రైతుల పోరాట ఫలితంగా రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలను విరమించుకోవడం జరిగిందని కానీ అట్టి చట్టాలను నేడు దొడ్డిదారిన విద్యుత్ సవరణ చట్టాన్ని, మార్కెట్ ముసాయిదా చట్టాన్ని తీసుకువచ్చి విద్యుత్తును మార్కెట్లను అంబానీ జోడీకి అప్పగించడం కోసం కుట్ర చేస్తున్నారని మోడీ రైతు వ్యతిరేక విధానాలపై అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయకపోవడం సిగ్గుచేటని రైతులకు పంట రుణాలను ఇవ్వకుండా బ్యాంకులో ప్రాణాలిక లేకుండా బుక్ అడ్జస్ట్మెంట్ చేస్తూ రైతులను ఇబ్బంది పాలు చేస్తున్నారని మండలంలోని పాలకుర్తి , చెన్నూర్ రిజర్వాయర్ ల పది సంవత్సరాల నుండి నత్త నడకన అత్యంత నిర్లక్ష్యంగా నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నారు అని కాబట్టి తక్షణమే వాటిని పూర్తి చేసి మండలంలోని చెరువులో కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని అదేవిధంగా భవిష్యత్తులో మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని కాబట్టి మండలంలోని రైతులు మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు ముస్కు ఇంద్రారెడ్డి ,గడ్డి సమ్మయ్య,గజ్జి శ్రీనివాస్, ఇంతల నాగిరెడ్డి,కౌడగని మల్లేష్,సోమ సత్యం, సోమ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల హామీల అమలుకు కృషి చేయండి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు**



దేవరుప్పుల జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య):రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని దేవరుప్పుల మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేసి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ఇంకా రేషన్ డీలర్లకు సంబంధించిన తదితర హామీలను అమలు చేస్తామన్నారు. మాకు ఇచ్చిన హామీల గూర్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి హామీల అమలుకు కృషి చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. రేషన్ డీలర్లు చాలీచాలని కమీషన్లతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల రేషన్ డీలర్లు మాశెట్టి నరేష్ ఏ. యాదగిరి సోమశేఖర్ సూరయ్య కృష్ణమూర్తి సత్తిరెడ్డి రాములు సుజాత శ్రీనివాస్ తదితర రేషన్ డీలర్లు పాల్గొని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

## డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. గూడూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ డాక్టర్.బీఆర్. అంబేద్కర్ గారు సమాజానికి దారి చూపిన మహానాయకులని,ఆయన కలలు కన్న సమాజం,సమానత్వంతో, న్యాయంతో కూడిన సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యమని,విద్య,స్వీయాభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలని,అంతేకాదు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి వర్గానికీ సామాజిక న్యాయం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని,అంబేద్కర్ గారి విగ్రహం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలవాలని,సమాజ సేవకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహ దాతైన కోస్న వెంకట సోమ లక్ష్మారెడ్డి ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల,గుగ్గిళ్ళ ఆదినారాయణ, రాపాక సత్యనారాయణ,గిరగాని కుమారస్వామి, చిలివేరి కృష్ణమూర్తి,పోగు శ్రీనివాస్ మెలుగురి యాకయ్య, గూడూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆదాయం రెట్టింపు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం... గిరిజనులకు ఎస్టి కమిషన్ అండగా ఉంటుంది.... జాటోత్ హుస్సేన్ నాయక్






మహబూబాబాద్ జులై 21 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలోప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం ఎస్ వై), ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహాయోజన ( పి ఎం ఎం కె ఎస్ ఎస్ వై) పథకాలపై షెడ్యూల్డ్ తెగల (ఎస్ టి) మత్స్య రైతులకు అవగాహన కార్యక్రమానికి జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలోని మత్స్య రైతుల, మత్స్యకారుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం ఎస్ వై) ను ప్రారంభించిందన్నారు.మహబూబాబాద్ గిరిజన ప్రాంతమని, కష్టాన్ని నమ్ముకొని జీవించే వారు వారి అభివృధి కోసం ఈ పథకం ఎంతోగానో ఉపయోగ పడుతుందనీ తెలిపారు.గిరిజన పేద ప్రజల ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇండ్లు మంజూరు చేసిందన్నారు.ఐటీడీఏ సంస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా గిరిజనులకు ఇల్లు నిర్మాణం కొరకు నిధులు ఇస్తుందని,గిరిజనులకు, మహబూబాబాద్ ప్రాంత ప్రజలకు ఏ సమస్య వచ్చినా జాతీయ ఎస్టి కమిషన్ తప్పకుండా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ తెగల మత్స్య రైతులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్.

### పుట్టిన రోజు సందర్భం గా పూల మొక్క ను అందజేసిన కమిషనర్



హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భం గా సోమవారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎమ్మెల్యే కు పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ఆదివాసీల జోలికి వస్తే అంతం తప్పదు.





## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు తుడుం దెబ్బ హెచ్చరిక ఏజెన్సీలో బంద్ ప్రశాంతం

కొత్తగూడ, జూలై 21 (మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జీవో నెంబర్ 49 ని ప్రవేశ పెట్టడాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ మండల బంద్ కి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం రోజున బందుకు పిలుపు ఇవ్వగా కొత్తగూడ మండలంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆదివాసీ ప్రజా సంఘాలు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసి దొర పటేళ్ల సంఘం ఆధ్వర్యంలో బందులో పాల్గొని బంధుని విజయవంతం చేశారు.బంద్ సందర్బంగా మండల కేంద్రం లోని వర్తక వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, ఆటోలు అందరుబంద్ పాటించి సహకరించారు. ఈ సందర్బంగా మండల ప్రజలకు వర్తక వ్యాపారులకు కృతజ్ఞతలు తెలుపారు. ఈ సందర్బంగా తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి, మల్లెల రాము మాట్లాడుతూ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జీవో %చీశీ% 49 నీ రద్దు చేయాలనీ ఆదివాసీల ఆస్థిత్వాన్ని, సాంస్కృతి సంప్రదాయలను ఐదవ షెడ్యూల్ హక్కులు చట్టాలు కాపాడాలని జీవో నెంబర్ 49 ద్వారా ఏర్పాటు చేయబోతున్న కొమరం భీం కన్వర్జేషన్ కరిడర్ కోసం లక్షన్నర ఎకరాల అటవీ భూమిని వన్యప్రాణి సంరక్షణ కోసం 600 కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ని కలుపుకొని కన్వషన్ కెరడర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని జీవో %అశీ% 49 అమలుతో ఆదివాసీల ఆస్తిత్వం దెబ్బతింటుందని ఎటుర్ నాగారం భద్రాచలం ఆసిఫాబాద్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసులు కనుమరుగు అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఆ జీవో ను రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి సంఘాలు పలు డిమాండ్స్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు ఐటీడీఏ లను పునరుద్ధన చేసి ఐటిడిఏ ల పరిధిలో ఉన్న 29 శాఖల జీవులను కలిపి చట్టం చేయాలి. %ిూజ% ( ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ) నీ ఏర్పాటు చేయాలి.ఆదివాసులకు ఐటిడి ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీలు ప్రకటించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి మంత్రి ఆదివాసి ఎమ్మెల్యేలు ఆదివాసుల సమస్యలు పరిష్కరించి ఐదవ షెడ్యూల్ చట్టాలను హక్కులను కాపాడాలి.పెండింగ్ లో ఉన్న ఆదివాసీ సాగు భూములకు %=ాఖీ=% పట్ట బుక్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన జిల్లా మండల నాయకులు కుంజ నర్సింగ రావు, పూనేం సందీప్ దొర, ఈక విజయ్, మల్లెల సారయ్య,ఈసం రామ స్వామి, లక్ష్మి నర్సు, సమ్మయ్య, జీవన్, మోకాళ్ళ సుధీర్, ఈక వెంకట్, లక్ష్మి నారాయణ, వట్టం శ్రీను బాబు,ఆదివాసీ ఉద్యోగ సంఘం సిద్దబోయిన బిక్షం, చుంచ సారయ్య వాసం కిషే%శీ%దర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



చిట్యాల, జులై 21 మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి సోమవారం మిత్రులు ఆర్థిక సహాయం చేశారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల్ల కుమారస్వామి కారోబార్ పని చేస్తూ ఏప్రిల్ 9న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుమారస్వామితో మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకున్న అతని చిన్ననాటి మిత్రులు రూ. 25 వేల రూపాయలను జిల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కుమారస్వామి మిత్రులైన బండారి సదయ్య,కంటి రమేష్, వెల్దండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తేలు కాటుకు గురై వస్తే .... ఆరోగ్య కేంద్రంలో అందని వైద్యం








**సమయపాలన పాటించని వైద్య సిబ్బంది**
**ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యం అందించాలని ప్రజల డిమాండ్**

దంతాలపల్లి,జూలై 21 ( సూర్య న్యూస్): దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, అలాగే వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ తేలు కాటుకు గురై చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా వైద్యులు,సిబ్బంది ఎవరూ లేకపోవడంతో భయాందోళనకు గురైనామని,కొద్ది సేపటికి వచ్చిన స్టాఫ్ నర్సు డాక్టర్ను ఫోన్ సంప్రదించి ఒక టీకా వేస్తాము,తరువాత మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పగా జిల్లా ఆసుపత్రికి వెళ్ళే సరికి ఎక్కువ సమయం పడుతుందని,ప్రాణాలకు ప్రమాదమని గ్రహించి,బాధతో సదరు మహిళ బంధువులు తొర్రూరులోని ఓ ప్రవైట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిధులను కేటాయిస్తుంటే క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఓట్ల కోసమే మాజీ మంత్రి పాకులాట




రాయపర్తి,జులై 21 (మేజర్ న్యూస్ సూర్య):స్థానిక సంస్థల ఎన్నికల ఓట్లు సంపాదించడం కోసమే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ రిజర్వాయర్లుకు నీటిని విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ధర్నా చేస్తానని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చేపడం హాస్యాస్పదం గా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రైతుల పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ అందించడం జరిగిందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు అప్పటి మంత్రిగా ఉండి పాలకుర్తి ప్రజలను మర్చిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసమే మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎస్సారెస్పీ కాలువల వెంట పాదయాత్ర చేపడుతున్నారని అన్నారు.రాయపర్తి మండలాన్ని తన సొంత మండలం గా చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావు మండలాన్ని ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు కష్టపడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలోవర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు,మార్కెట్ డైరెక్టర్ దామోదర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, కాంచనపల్లి వనజారని, మాచర్ల ప్రభాకర్,రెంటల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్,గారే బిక్షపతి,మచ్చ రమేష్ , మచ్చ నీలయ్య,పిరాని ప్రవీణ్ , అయిత కమలాకర్, చెడుపాక నాగేష్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు
## పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ఉమ్మడి కడవెండి మాదాపురం ధర్మపురం గ్రామాల సరిహద్దులలో గల చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ వానకొండయ్య లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించానని సంబంధిత జీవోను కూడా తీసుకొచ్చానని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయుధ పోరాట యోధుల పురిటిగడ్డపై వెలసిన శ్రీ వాన కొండయ్య లక్ష్మీ నరిసింహ స్వామి వారి జాతర తాత, ముత్తాతల కాలం నుంచి కొనసాగుతున్నదని, దేవస్థానం అభివృద్ధి విషయంలో చొరవ చూపి ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకురావడం జరిగిందని చుట్టు పక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని భక్తులు కూర్చోవడానికి స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారని దేవస్థాన అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని త్వరలో దేవస్థానం అభివృద్ధి పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఎమ్మెల్యే నాయినికి శుభాకాంక్షలు తెలిపిన కుడా చైర్మన్ ఇనగాల
## పుట్టిన రోజు సందర్భం గా పూల మొక్కను అందజేసిన ఇనగాల




హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భం గా సోమవారం కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టులకు బే షరతు గా ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



గణపురం జూలై 21 మేజర్ న్యూస్ సూర్య:జర్నలిస్టులను అవమానకరంగా మాట్లాడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే క్షమాపణ చెప్పాలని బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి గణపురం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ఆదివారం మంత్రుల రాక సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టులను ఉద్దేశించి ఏం రాస్తారో రాసుకోండి అని ఏం పీకలేరని మాట్లాడడం దారుణం అన్నారు. జర్నలిస్టుల పట్లఅనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ పో రెడ్డి పూర్ణచందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు.

## జాఫర్ రిజ్విని పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య, హనుమకొండ లోని వాసవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జాఫర్ రిజ్వి ని పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఏకు రాజు, ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## నాయిని రాజేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్క ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారులి

# జర్నలిస్టులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 21 మేజర్ న్యూస్: జర్నలిస్టులపై స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ సోమవారం డిమాండ్ చేశారు. భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం లో రాజకీయ నాయకులకు , అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ ఆశయాలు లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న పత్రిక ,మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని . అధికారంలోకి రావడానికి అదే అవమానించబడ్డ మీడియా కారణమని తెలియదా అని ప్రశ్నించారు జర్నలిస్టు సోదరులు లేకుంటే మీరు చేసే కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లేవా అన్నారు మీ ఎమ్మెల్యే పదవి కంటే ఎక్కువ సేవ మీడియా సోదరులు చేస్తున్న విషయం గమనించాలన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి బొజ్జాపెల్లి మహర్షి,రేణుకుంట్ల అరవింద్, ఐచ్చుల చిరంజీవి,గుర్రం నాగరాజ్ లు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం పెన్షన్లు పెంచాలి...



### ఎంసీపీఐ యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న.. సామూహిక నిరాహార దీక్ష..

కేసముద్రం,జూలై 21: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఎంసీపిఐ యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటైన చేయూత పథకంలో భాగంగా కొత్త పెన్షన్లు వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల కు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు )పార్టీ ఏఐసీటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం దీక్షా శిబిరంలో కంచ వెంకన్న, ఎంసిపిఐ (యు )జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో నేటి కాంగ్రెస్ రెండు సంవత్స రాల కాలంలో ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పెన్షన్లు మంజూరు కాక మీసేవ సెంటర్లో వేలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారని, నేటికీ పింఛన్లు మంజూరు కాకపోవడంతో లబ్ది దారులు చాలా ఇబ్బంది లు ఎదుర్కొంటు న్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేసి, లబ్ధిదారులను ఆదు కోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచుకుంటే లబ్ధిదారుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ప్రజా ఆందోళనలు నిర్మించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు )జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బోడ వీరన్న, నేరడ వీరస్వామి,నార బోయిన రాజు ,నాగేంద్ర, బుచ్చమ్మ, పందుల ఎల్లమ్మ ,వల్లందాస్ పుష్ప, వి. ఊర్మిళ ,కె పద్మ, వి భాగ్యలక్ష్మి,ఎస్.పూలమ్మ ,జి.భూలక్ష్మి,బి. అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని, రుద్రేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని కుటుంబ సభ్యులు









వరంగల్, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య, తన జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం హనుమకొండలోని శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి అర్చక బృందం వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వరంగల్ చారిత్రక స్థలమైన వేయి స్థంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నాయిని, వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె, అల్లుడు డాక్టర్ గోదా విష్ణు రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయించండి



## నగర మేయర్ గుండు సుధారాణి

హనుమకొండ, జూలై 21, మేజర్ న్యూస్ సూర్య,వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు వీలైనంత త్వరగా నీరందేలా చర్యలు తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా జరిగే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన వార్త తెలియగానే మేయర్ గుండు సుధారాణి హుటాహుటిన ఫిల్టర్ బెడ్ ప్రాంతానికి చేరుకొని చేస్తున్న మరమ్మత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని మూడు ఫిల్టర్ బెడ్ ల ద్వారా నీటి సరఫరా లో ఆటంకం కలగకుండా అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కోనుటకుబల్దియా ద్వారా రెండు 500 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను వెంటనే కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్, ఈ ఈ రవికుమార్, డి ఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవి గా అమ్మవారి దర్శనం..



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జులై 21):-జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు శాకాంబరీ దేవి అలంకారణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం మహిళ భక్తులు, అర్చకులు గంగు సాంబమూర్తి, రామశాస్త్రి అయ్య శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారిని వివిధ రకాల పూలు, పండ్లు, కూరగాయల తో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. రామిని అనురాధ, రాణి, హైమా, జ్యోతి, రమ, ప్రమీల, శశికళ, మౌనిక, చందన, చారి, విగ్నేష్, అరుణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లోఅరుదైన మెదడు-వెన్నుపాము శస్త్రచికిత్స విజయవంతం







వరంగల్, జులై 21, మేజర్ న్యూస్ సూర్యవరంగల్ మెడికవర్ హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరో సర్జన్ డా. టి. సంజయ్ నేతృత్వంలో ఒక అరుదైన, క్లిష్టమైన మెదడు-వెన్నుపాము శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్సను వరంగల్‌లోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరపడం విశేషం. 71 సంవత్సరాల నాగయ్య అనే రోగికి బీపీ, అస్తమా వంటి అనారోగ్యాలు ఉన్నప్పటికీ, మెదడు, వెన్నుపాము కలిసే ప్రాంతమైన సెర్వికో మెడుల్లరీ జంక్షన్ వద్ద ఒక గడ్డ (కణితి) ఏర్పడింది. పేషెంట్ మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చి అవసరమైన పరీక్షల అనంతరం జూలై 15న శస్త్రచికిత్స చేశారు. ఈ ప్రాంతంలో గడ్డ ఏర్పడితే శ్వాసనాళాలు, చేతులు-కాళ్లకు వెళ్లే నరాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. శస్త్రచికిత్స సమయంలో నరాలపై ఒత్తిడి వస్తే, శ్వాస తీసుకోవడం ఆగిపోవచ్చు, చేతులు-కాళ్లు నిశ్చలమవుతాయి. అందువల్ల దీన్ని అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సగా పరిగణిస్తారు. శస్త్రచికిత్సను హై-ఎండ్ మైక్రోస్కోప్, హై-స్పీడ్ డ్రిల్, మరియు ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ వంటివి ఉపయోగించి, పూర్తిగా మత్తు ఇవ్వకుండా, ఆపరేషన్ సమయంలోనే చేయి కాలు కదలికలను గమనిస్తూ చాలా జాగ్రత్తగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ పూర్తిగా కోలుకొని చేతులు, కాళ్లలో స్పర్శ పొందారు. ప్రస్తుతం స్వతంత్రంగా నడవడం, తన పనులు చేసుకోవడం వంటి సామర్థ్యాలను తిరిగి పొందారు. శస్త్రచికిత్సలో డా. టి. సంజయ్ (న్యూరో సర్జన్), డా. వాసు ప్రకాష్ (అనస్థీషియా నిపుణులు), డా. లక్ష్మీ దీపక్ నాగులు (క్రిటికల్ కేర్ నిపుణులు) డా. ఉన్నైస్ (అసిస్టెంట్ న్యూరో సర్జన్) భాగస్వాములయ్యారుకార్యక్రమంలో సెంటర్ హెడ్ నమ్రత పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది





### రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
### అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయి
### పదేళ్ల తర్వాత తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ
### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల జూలై 21 మేజర్ న్యూస్ (సూర్య):పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాని రేషన్ కార్డులు, కాంగ్రెస్ ప్రభుత్వంలో అందజేసి పేదల కల నెరవేరుస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో మండల వ్యాప్తంగా మంజూరైన కొత్త, సవరణ రేషన్‌కార్డులు 1214 మంది లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలన్నింటికీ మూలమైన రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని నమ్మించి మోసం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 5.60లక్షల నూతన రేషన్‌కార్డులు మంజూరైనట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందుతాయని కార్డులేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ అడెపు ఆండాలు ఎంపిడిఓ తాటి సురేష్ కుమార్ కొడకండ్ల ఏఎంసీ చైర్మెన్ నల్ల ఆండాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మండల మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిళ్ళ వెంకన్న ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ నల్ల యాదగిరి దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ తోటకూరి వెంకన్న తోటకూరి సందీప్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ దౌపాటి నరసింహులు సోషల్ మీడియా నాయకులు గనుపాక ప్రదీప్ లొడంగి అశోక్ మాసంపల్లి సాత్విక్ అధికారులు కార్యకర్తలు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.